క్లుప్తంగా

క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత



సరిపల్లిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడా సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు అన్నారు. గురువారం మండలంలోని సరిపల్లి గ్రామ సచివాలయం వద్ద యువతకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వెంకట్రావు, సర్పంచ్ ఈదా సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని చింతపర్రులో గుండెపోటుతో మృతి చెందిన చేబ్రోలు శేషారావు(44) కుటుంబ సభ్యులకు గురువారం వైఎస్సార్ బీమా కింద మంజూరైన ఆర్థిక సహాయాన్ని శేషారావు కుటుంబ సభ్యులకు గురువారం సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు చేతుల మీదుగా అందజేశారు. శేషారావు వ్యవసాయ కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడంతో వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు మంజూరయ్యాయి. పంచాయతీ కార్యదర్శి షేక్ సులేమాన్ పాల్గొన్నారు.

సారె సమర్పణ

పాలకొల్లు అర్బన్: మండలంలోని గవరపేటలో ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర సందర్భంగా సుమారు 500 మంది మహిళలు వివిధ రకాల స్వీట్లు, పండ్లతో సారె సమర్పించారు. నందివాహనంపై శ్రీ గౌరీ పరమేశ్వరులకు ఇంటింట పొన్నులతో పూజలు చేశారు. నందివాహనాన్ని మోసి భక్తిని చాటుకున్నారు. గురువారం రాత్రి గ్రామంలోని చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామ ప్రజలంతా చెరువు వద్దకు చేరుకుని నిమజ్జనోత్సవాన్ని తిలకించారు.

చిన్నారికి ఆర్థిక సహాయం

పెనుగొండ: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆచంట మండలం పెనుమంచిలికి చెందిన శీలం దివ్య(8)కు రూ.1,01,000 వారధి సంస్థ అధ్యక్షుడు కామాక్షి రవి సిన్హా తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ లివర్ క్యాన్సర్ రావడంతో శస్త్ర చికిత్సకు రూ.6 లక్షల వ్యయం అవుతుందని వైద్యులు చెప్పడంతో తండ్రి శ్రీను ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. దీంతో పెనుగొండ విశ్వతేజ డిగ్రీ , ఇంటర్ విద్యార్థుల సహకారంతో విరాళాలు సేకరించి చిన్నారి బంధువు బొక్కా వెంకట రమణకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎం.నాగబాబు, ప్రిన్సిపాల్స్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణాలు

యలమంచిలి: తిరుమల తిరుపతి దేవస్థానం, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు చోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులతో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నట్లు సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ మన్నే కుమారస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు ఆధ్వర్యంలో ఈ నెల 16న పాలకొల్లులో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, 17న యలమంచిలి మండలం కట్టుపాలెంలో, 18న తణుకు మండలం దువ్వలో, 19న తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామంలో ఈ కల్యాణాలు ఉంటాయని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులతో శ్రీనివాస కల్యాణం జరుగుతుందని వివరించారు. భక్తులంతా సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చి ఈకల్యాణాన్ని తిలకించాలని కోరారు.

వేణుమాధవరెడ్డికి అభినందనలు

పెనుగొండ: వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కొవ్వూరి వేణుమాధవ రెడ్డిని నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్ధ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వేణుకు అభినందనలు తెలిపిన వారిలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, జిల్లా కార్యదర్శి జెంట్రీ శ్రీను, తిక్కిరెడ్డి పవన్‌కుమార్ ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

నరసాపురం రూరల్: విద్యార్థుల సమస్యల సమస్యల పరిష్కారం కోసం పోరాడటంలో ముందుండేది భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వాసు అన్నారు. గురువారం పట్టణంలోని మీరా స్మారక విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నరసాపురం పట్టణ మహాసభ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెనుగొండ పట్టణ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఈశ్వరరాము అధ్యక్షతన జరిగిన నూతన కమిటీ ఎన్నికలో 17 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ కార్యదర్శిగా కె.సాయికృష్ణ, అధ్యక్షుడిగా డి.అనిల్ బాబు బాధ్యతలు తీసుకున్నారు.

సంక్షేమం కావాలంటే జగనే రావాలి

పెనుగొండ: పేద ప్రజలకు మరింత సంక్షేమం అందించడానికి, ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమం అమలుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పెనుగొండ సచివాలయం -04లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ప్రగతి నివేదికను ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సచివాలయం పరిధిలో రూ.18 కోట్లుకు పైగా ఖర్చు చేసి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి(బాబీ), పలివెల శ్రీను, కాసాని శ్రీను, ఎంపీటీసీ సభ్యుడు తాడి సుబ్బిరెడ్డి, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, దొమ్మేటి దేవి, నేలపూడి లక్ష్మణరావు, యువజన విభాగం కార్యదర్శి జెంట్రీ శ్రీను, వేండ్ర వెంకట రమణ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రగతిపథంలో గ్రామాలు

యలమంచిలి: జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత గ్రామాలన్నీ ప్రగతిపథంలో పయనిస్తున్నాయని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి అన్నారు. కట్టుపాలెం గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కట్టుపాలెం గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదిలీలో 25 పథకాల ద్వారా రూ. 14,30,81,835 కోట్లు, పరోక్ష నగదు బదిలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.8,31,67,916 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.2,39,64,109 కోట్లు వెరసి మొత్తం రూ.25,02,13,860 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక బోర్డులను ఆమె ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పొన్నమండ ముత్యాలరావు ఎగురవేశారు. కార్యక్రమంలో కట్టుపాలెం, లక్ష్మీపాలెం సర్పంచ్‌లు పొన్నమండ నాగరాజు, గటిగంటి మహేష్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పొన్నమండ ముత్యాలరావు నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, చివటపు నాగేశ్వరరావు, బోనం బులివెంకన్న, డేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు, తిరుమాని శ్రీనివాస్, పొన్నమండ ఏడుకొండలు, పెచ్చెట్టి రాంబాబు, అప్పారి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: సచివాలయం-04 వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



యలమంచిలి: పెనుమర్రులో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి



పాలకొల్లు అర్బన్: చింతపర్రులో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి



పెనుమంట్ర: సత్యవరంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

పేదల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

పాలకొల్లు అర్బన్: పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాలని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి చెప్పారు. పాలకొల్లు మండలం చింతపర్రులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ కనకలక్ష్మి పాల్గొని మాట్లాడారు. మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ ఫలాలన్నీ వారికే అందిస్తున్నారన్నారు. వడ్లవానిపాలెం, చింతపర్రు గ్రామాలకు సంబంధించి ప్రత్యక్ష ప్రయోజనాలుగా 22,37,46,877, పరోక్ష ప్రయోజనాలు 6,76,22, 964, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.3,93, 30,000, మొత్తం రూ.33,06,99,841 ప్రయోజనాలు గ్రామ ప్రజలకు కల్పించినట్లు ఎంపీపీ చెప్పారు. గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెన్మెత్స వెంకట రామకృష్ణంరాజు, వడ్లవానిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, గ్రామ పార్టీ నాయకులు తాళం రవి, సిర్రా రవి, గుమ్మాపు హారిక, ఆకుమర్తి మోషే, రెడ్డి మాసు నాగేంద్ర, అంగర రమేష్, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, నోడల్ అధికారి కేఎం వైభవతి తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

పెనుమంట్ర: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల బీసీసెల్ అధ్యక్షుడు దొంగ దుర్గా ప్రసాద్ అన్నారు. గురువారం సత్యవరం సచివాలయ పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కొయ్యేటిపాడు సర్పంచ్ కర్రి మునిరామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సత్యవరం, కొయ్యేటిపాడు గ్రామాలలో రూ.24 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసిన ఘనత మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికలలో తిరిగి గెలిపించుకోవడం ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని గ్రామస్తులను కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీటీసీ సభ్యుడు గడ్డం ఈశ్వరుడు, ఆవిష్కరించగా, పార్టీ జెండాను గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడపాటి వీర వెంకట నారాయణరెడ్డి ఎగుర వేశారు. కార్యక్రమంలో మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ జోగిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు నల్లమిల్లి ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ తమనంపూడి పల్లారెడ్డి, వీరవల్లి స్వామి పాల్గొన్నారు.

మంత్రి జోగి రమేష్‌ను కలిసిన పెద్దిరాజు

పోడూరు: రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ప్రభుత్వవిప్ ముదునూరి ప్రసాదరాజులను గురువారం నరసాపురంలో ఒక కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన పక్కా ఇళ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, అలాగే కాలనీల్లో మౌలిక వసతులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించినట్లు పెద్దిరాజు తెలిపారు.

డీఎన్నార్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాలకొల్లు సెంట్రల్: దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత సంవత్సర కాలంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన సంయుక్తంగా నిర్వహిస్తున్న అసోసియేషన్ డాటా ఎంట్రీ ఆపరేటర్, బ్యూటీషియన్ కోర్సుల్లో కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు ప్రముఖ ఆడిటర్ కలిదిండి రామరాజు, జయలక్ష్మీ దంపతులు సర్టిఫికెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సీడీసీ సభ్యులు అడబాల వెంకటరమణ, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, అంజలి, వారిజా లిల్లీ పాల్గొన్నారు.

ఈవ్‌టీజింగ్ చేస్తే కఠిన చర్యలు

పాలకొల్లు సెంట్రల్: ఎవరైనా సరే ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే పోలీసులు తీసుకునే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుందని సీఐ దారావత్తు రాంబాబు అన్నారు. గురువారం సీఐ రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో ఛాంబర్స్ కళాశాల, మాంటిస్సోరి కళాశాలలు వదిలే సమయం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకూ గస్తీ నిర్వహించామన్నారు. ఈ సమయంలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్ వల్ల కలిగే నష్టాలపై వివరిస్తూ విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

జగనన్న పాలనలోనే సమన్యాయం



అబ్బిరాజుపాలెంలో మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

యలమంచిలి: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు జగనన్న పాలనలో సమన్యాయం జరిగిందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వరుసగా రెండవ రోజు గురువారం అబ్బిరాజుపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఆ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. మళ్లీ ఈ పథకాలన్నీ పారదర్శకంగా అమలవ్వాలంటే జగనన్నకు మరోసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, చింతలపూడి, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్ కామిశెట్టి సాయిబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాడి దుర్గాప్రసాద్, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్ చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్రా జయసరిత, పార్టీ జిల్లా కమిటి సభ్యులు బోనం బులి వెంకన్న నాయకులు శిరిగినీడి దొరబాబు, శిరిగినీడి రామకృష్ణ, తాళ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

385 అక్రమ మద్యం బాటిళ్ల స్వాధీనం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉన్నారనే సమాచారం అందడంతో ఆ ప్రదేశంలో తనిఖీ చేయగా 385 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ ఎల్.చిరంజీవి తెలిపారు. గురువారం పత్రికా ప్రకటనలో వివరిస్తూ స్థానిక 19వ వార్డు బంగారు కొట్టు సెంటర్, మామిడివారి వీధిలోని ఓ షాపులో ఎం.ప్రసాద్ అనే వ్యక్తి అక్రమ మద్య కలిగి ఉండడాన్ని గుర్తించామని పేర్కొన్నారు. ఇతను పట్టణంలో చిల్లర అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేసినట్లు తెలిపారు. హర్యానా నుంచి తీసుకువచ్చిన ఫుల్ బాటిల్స్ 22, 750 ఎం.ఎల్ బాటిల్స్ 134, యానాం నుంచి తీసుకువచ్చిన 500 ఎంఎల్ టిన్ బీర్ బాటిల్స్ 229 స్వాధీనం చేసుకున్నామని వివరించారు. వీటి విలువ రూ.3,06,270 లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చిరంజీవి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై షేక్ ఖాసిం, హెచ్‌సీలు షరీఫ్, బి.వీరభద్రరావు, డి.రంగారావు, బి.రాజ్‌కుమార్, షేక్ బాబావల్లి పాల్గొన్నారు.

రేపటి నుంచి వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివార్ల దివ్య కల్యాణ మహోత్సవ 31వ వార్షికోత్సవం జరపనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుంపట్ల నాగశ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక మఠం వీధిలో ఓ ప్రైవేటు అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణోత్సవ విగ్రహాలతో స్వామివారి కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 16వ తేది నుండి 19వ తేది వరకూ పెనుమదం రోడ్డు, ఆర్ ఆర్ రైస్‌మిల్లు ప్రాంగణంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు కార్యక్రమ వివరాలను విలేకరులకు వెల్లడించారు. కార్యక్రమంలో సిద్ధ సంకల్ప యోగ వ్యవస్థాపకులు ప్రేమ్ నిరంజన్ గురూజీ (నాన్న), డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి, ఉత్సవ కమిటీ సభ్యులు రేపూరి సూర్యనారాయణ, కర్నేని రోజా రమణి, మేడికొండ శ్రీనివాసరావు, సోమంచి శ్రీనివాసశాస్త్రి, డాక్టర్ కేఎల్‌పీఎస్ వర్మ పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలకు ఐదో మహా పాదయాత్ర

పెనుమంట్ర: హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పెనుమంట్ర వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటి అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి చేపట్టి ప్రారంభించిన నవ దేవాలయాల సందర్శన పాదయాత్ర గురువారం ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనార్థం పెనుమంట్ర శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంనుంచి బయలుదేరింది. ఇప్పటి వరకు నాలుగు పాదయాత్రతో నాలుగు ప్రముఖ దేవాలయాలను సందర్శించి హిందూ ధర్మ పరిరక్షణ పరిషత్ బృందం ఐదో మహా పాదయాత్రగా ద్వారకాతిరుమల దేవాలయాన్ని ఎంచుకున్నారు. సుమారు 150 మందికి పైగా భక్తులు పాల్గొన్న బృందానికి మార్గమధ్యంలో తాడేపల్లిగూడెం శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. అనంతరం భక్తులు పాదయాత్రగా ద్వారకాతిరుమలకు బయలుదేరి వెళ్లారు.



తాడేపల్లిగూడెం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు

ఇంట్లోకి దూసుకెళ్లిన టిప్పర్ లారీ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్డులో టిప్పర్ లారీ ఇంటిలోకి దూసుకువెళ్లిన సంఘటనలో పెనుప్రమాదం తప్పింది. గురువారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి తెల్లవారితే గురువారం ఓ టిప్పర్ లారీ బ్రాడీపేట కెనాల్ రోడ్డు పక్కనే నివాసం ఉంటున్న రెడ్డి ప్రసాద్, రెడ్డి సుధాకర్‌ల ఇళ్లలోకి దూసుకుపోయింది. తెల్లవారు జాము కావడంతో ఎవ్వరూ ఇంటి ముందు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇంటి ముందు ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న బడ్డీ ఉందని ఈ సంఘటనలో బడ్డీతో పాటు ఇంటి ముందు భాగంలో ఉన్న గదులు, ప్రహరీ, మూడు మోటర్ సైకిళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. బాధితులు పట్టణ పోలీస్‌స్టేషన్‌కువెళ్లి మాకు జరిగిన నష్టానికి లారీ యజమాని నుంచి తగిన న్యాయం చేయాలని కోరినట్లు స్థానికులు తెలిపారు.



ఇంటిలోకి దూసుకువెళ్లిన టిప్పర్ లారీ

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్/పాలకొల్లు సెంట్రల్/పోడూరు/యలమంచిలి/పెనుగొండ: విద్యుత్ తీగలపైకి వచ్చిన చెట్టు కొమ్మల తొలగింపు నిమిత్తం పలు మండలాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ బళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నరసాపురం మండలంలోని రుస్తుంబాద రూరల్, యర్రంశెట్టివారిపాలెం, సీతారామపురం, కొప్పర్రు, లిఖితపూడి, సరిపల్లి గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ, పాలకొల్లు పట్టణంలోని శంభునిపేట, బ్రాడీపేట, కొడిగట్టు, లక్ష్మీనగర్, మార్క్‌పేట, పెనుమదం రోడ్డు, సాయి ఐశ్వర్య నగర్, బంగారు వారి చెరువుగట్టు, బ్రాడీపేట బైపాస్ రోడ్డు ఏరియాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకూ, పోడూరు మండలంలోని పోడూరు, మినిమించిలిపాడు, పండితవిల్లూరు, తూర్పుపాలెం, కవిటం, జగన్నాథపురం, వేడంగి, వేడంగిపాలెం, జిన్నూరు, మట్టపర్రు, కొమ్ముచిక్కాల, పి.పోలవరం, వాలమర్రు, కాపవరం, పెనుమదం, అప్పన్నచెరువు, రావిపాడు, గుమ్మలూరు గ్రామాల్లో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, యలమంచిలి మండలంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆచంట మండలంలో కూడా ఉదయం 7:30 నుంచి మధ్యాహ్నం 12 వరకూ ఆచంట, కొడమంచిలి, కోడేరు, పెదమల్లం, ఆచంట వేమవరం, భీమలాపురం, వల్లూరు, కరుగోరుమిల్లి, అయోధ్యలంక, పోడూరు మండలంలోని వద్దిపర్రు గ్రామాల్లో సరఫరా నిలిపేస్తామని విద్యుత్ శాఖ ఏడీఈ డి.నాగేశ్వరరావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

కోట్లాది రూపాయల వ్యయంతో కాలనీల అభివృద్ధి

పెనుగొండ: పెనుగొండలో తీవ్ర నిర్లక్ష్యానకి గురైన కాలనీల అభివృద్ధికి కోట్లాది రూపాయల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుగొండలో కోడి పందేల దిబ్బ కాలనీలో పర్యటించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సమయంలో కాలనీ ఏర్పాటైనా, అనంతరం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే రూ.1.25 కోట్లుతో రహదారులు, లక్షలాది రూపాయల వ్యయంతో విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. అదేవిధంగా సొంత ఖర్చులతో తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరాకు సొంత నిధులు ప్రతి నెలా రూ.48 వేలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నగరేశ్వర స్వామ కాలనీలో రూ.కోటితో రహదారులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ కాలనీలో రూ.15 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం, బాపూజీ పురంలో రూ.15 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం, జిలం చెరువులో రూ.15 లక్షలతో రహదారి నిర్మాణాలు పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే రూ.20 లక్షలతో డ్రయినేజీ నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కాలనీలో రూ.10 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజుగూడెంలోనూ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. వీటితో పాటు ప్రతీ సచివాలయం లోనూ రూ.2 0లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.



పెనుగొండ కోడి పందేల దిబ్బలో పర్యటిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

అప్పారావు కుటుంబ సభ్యులకు పరామర్శ

నగరేశ్వర స్వామి ఆలయ ట్రస్ బోర్డు సభ్యుడు చలుమూరి అప్పారావు మాతృమూర్తి లక్ష్మీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, ఎస్సీ సెల్ పలివెల శ్రీను, జిల్లా యువజన విభాగం కార్యదర్శి జెంట్రీశ్రీను, తమనంపూడి అబ్బులు రెడ్డి, తేతలి చిట్టిరెడ్డి, గుడాల యేసు, లింగోలు భాస్కరరావు, సుంకర నాగబాబు, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, గుడాల దుర్గారావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి హృదయం ఓ దేవాలయం

ఏసుక్రీస్తు నామంలో ఉన్న ప్రతీ ఒక్కరి హృదయం ఓ దేవాలయం వంటిదని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం రాత్రి ఆచంటలో పాస్టర్ జి.రాజు ఆధ్వర్యంలో జరిగిన స్తుతి యాగం వేడుకల్లో పాల్గొని ప్రార్ధనలు చేశారు. స్తుతి యాగానికి క్రైస్తవ సోదరులు వేలాదిగా తరలిరావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిస్టర్ పారోస్‌లు క్రీస్తు సందేశాన్ని అందించారు. ఏఆర్ స్టీవెన్‌సన్ క్రీస్తు గీతాలతో అలరించారు. కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిద జాన్సన్, పాస్టర్ తిమోతిరాజు, బి.డేవిడ్ రాజు, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.